అర్హులైన గిరిజనులకే సంక్షేమ పథకాలు

గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ పీవో రాహుల్

గిరిజన దర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న పీవో

భద్రాచలం, జూన్ 16 : దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారికే పథకాలు అందించడానికి యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ ఆదేశించారు. భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో పీవో గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించి.. మిగిలిన వాటిని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పంపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోడు భూములు, వ్యక్తిగత, భూ సమస్యలు, గిరిజన గురుకులాల్లో ఇంటర్మీడియట్, ఐదో తరగతిలో సీట్లు ఇప్పించడం తదితర అంశాలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. గిరిజనులు సమర్పించిన అర్జీలను ఆన్‌లైన్ చేయించి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీవో డేవిడ్‌రాజ్, డీడీ మణెమ్మ, ఎస్‌డీసీ రవీంద్రనాథ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీశ్, ఎస్‌వో భాస్కరన్, ఏవో సున్నం రాంబాబు, డీటీఆర్‌వో ఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, ఎఫ్‌డీసీ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'బ్రిలియంట్' విద్యార్థుల ప్రతిభ

అడ్వాన్స్ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

బూర్గంపహాడ్, జూన్ 16 : ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ సోమవారం తెలిపారు. ఎంపీసీలో ఎన్.వెంకటసాయి గణేష్ 465, బి.జాహ్నవి 460, పి.జయంత్‌రెడ్డి 459 రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను బీఎన్ఆర్ ప్రత్యేకంగా అభినందిస్తూ భవిష్యత్‌లో జరిగే సెకండియర్‌లో స్టేట్ ర్యాంకులు సాధించి ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. జూలై నుంచి ఎంసెట్ లాంగ్‌టర్మ్, జేఈఈ మెయిన్స్‌కు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు సమయపాలన పాటించాలి : సీడీపీవో సలోమి

చంద్రుగొండ, జూన్ 16 : అంగన్‌వాడీలు సమయపాలన పాటించాలని, టైం ప్రకారం కేంద్రాలు తెరవాలని, సిలబస్ ప్రకారం ప్రీ స్కూల్ కార్యక్రమం జరిగేలా చూడాలని సీడీపీవో సలోమి అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు. సోమవారం చంద్రుగొండ ప్రాజెక్టు స్థాయి సమావేశం ఐసీడీఎస్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు రక్తహీనత సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. గ్రామాల్లో బాల్యవివాహాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సంపత్, డీపీవో రాము, అధికారులు, సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, సుజాత, లక్ష్మి, రాణి, మహలక్ష్మి, అరుణ, నాగమణి, శకుంతల పాల్గొన్నారు.

ఇంకుడుగుంతల పరిశీలన

ఇల్లెందు, జూన్ 16 : ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ఇటీవల నిర్మించిన ఇంకుడుగుంతలను కేంద్ర కమిటీ సభ్యులు సోమవారం పరిశీలించారు. ఇల్లెందు మున్సిపా లిటీ పరిధిలో 24 వార్డుల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ఇటీవల 155 ఇంకుడు గుంతలు నిర్మించారు.అలాగే పట్టణ పరిధిలో పలువురి ఇంటి యజమానులను ప్రోత్సహించి కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా ఇంకుడుగుంతలు నిర్మాణం చేసి, వాటిని జలశక్తి అభియాన్ సైట్‌లో నమోదు చేశారు. వాటిని సెంట్రల్ టీం ఇల్లెందు పట్టణంలోని 24వ వార్డులో పర్యటించి ఇంకుడుగుంతలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ మురళి, రాజు, టెక్నికల్ అసిస్టెంట్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, జూన్ 16 : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి స్వామివారికి ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను సోమవారం ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడామండపంలో నిత్యకల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

అన్నపురెడ్డిపల్లి, జూన్ 16 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో మహాలక్ష్మి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

సీఐటీయూ సభలను జయప్రదం చేయాలి

ఇల్లెందు, జూన్ 16 : ఈ నెల 21, 22 తేదీల్లో జరిగే ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్‌నబీ అన్నారు. సోమవారం ఇల్లెందు ఆర్టీసీ డిపో కార్మికుల అడ్డాపై సీఐటీయూ డిపో అధ్యక్షుడు ఐ.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. తాళ్లూరి కృష్ణ, అంజయ్య, నూర్ భాష, వెంకటయ్య, అశోక్, కృష్ణ, మహేశ్వరి, నాగలక్ష్మి, ఏఎస్ రావు, సురేష్, సయ్యద్ అలీ పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

ఇల్లెందురూరల్, జూన్ 16 : సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు వెంటనే పెంచాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్‌షావలి అన్నారు. సోమవారం ఇల్లెందు ఏరియా జేకే సివిల్ డిపార్ట్‌మెంట్‌లో కార్మికుల మస్టర్ల వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సర్కార్ కాంట్రాక్టు కార్మికులు పడే శ్రమను గుర్తించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21, 22న నిజామాబాద్‌లో జరిగే మహాసభల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, నాయకులు రాజేశ్వరి, సైదా, మంజు, ఫాతిమా, విజయ, ప్రణయ్, మాధవి, సుభద్ర, ఎల్లమ్మ, తరుణ్, జగదీష్ పాల్గొన్నారు.

WANTED DRIVERS & OPERATORS

VK, OCP కొత్తగూడెం ఏరియాలో టిప్పర్లు, డోజర్లు, ఎక్స్‌కావేటర్లు, గ్రేడర్లు నడుపుటకు అనుభవంగల డ్రైవర్లు మరియు ఆపరేటర్లు కావలెను.

దరఖాస్తు చేయువారు మీ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికేట్స్, వ్యాలిడ్ లైసెన్స్, ఆధార్ కార్డు మరియు SCCL నుండి పొంది ఉన్నచో VTC, IME ధ్రువీకరణ పత్రములు మీ బయోడేటాకు జత చేసి ఈ క్రింది అడ్రస్‌కు **14-06-2025 నుండి 24-06-2025 లోపు** పంపగలరు:

అడ్రస్: ఇం.నెం. 9/2/16, 1వ అంతస్తు, SBI మినీ బ్యాంక్ ప్రక్కన, రామాలయం దగ్గర, బాబు క్యాంప్ మెయిన్ రోడ్, చుంచుపల్లి (మండలం), కొత్తగూడెం-507 101. కంపెనీ మేనేజ్‌మెంట్: SCPL

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

దమ్మపేట : మాట్లాడుతున్న ఎంఈవో లక్ష్మి

దమ్మపేట, జూన్ 16 : హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి నాల్గో తరగతిలో ప్రవేశాలకు గాను విద్యార్థులు ఈ నెల 18వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో కే.లక్ష్మి సూచించారు. సోమవారం మండలంలోని అన్ని పాఠశాలల పీడీ, పీఈటీలతో మండల విద్యాశాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయి ఎంపికలు 19వ తేదీన దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ఆవరణలో ఉంటాయన్నారు. సమావేశంలో రామనాథం, పవన్‌కుమార్, భద్రయ్య, కృష్ణ, మల్లేష్, రామారావు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్ మండలంలో..

బూర్గంపహాడ్, జూన్ 16 : రాష్ట్రంలో హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్ క్రీడా పాఠశాలల్లో నాల్గవ తరగతి ప్రవేశానికి ఎంపికలు బూర్గంపహాడ్ మండల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళ, బుధ వారాల్లో నిర్వహిస్తున్నట్లు జరుగుతుందని ఎంఈవో యదుసింహరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 17న ఉదయం 10 గంటలకు బాలికలకు, 18న ఉదయం బాలురకు ఈ ఎంపికలు నిర్వహిస్తామన్నారు.

అన్నపురెడ్డిపల్లి మండలంలో..

అన్నపురెడ్డిపల్లి, జూన్ 16 : తెలంగాణ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఈ నెల 18వ తేదీన మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో ఆనంద్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇల్లెందు మండలంలో..

ఇల్లెందు రూరల్, జూన్ 16 : తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల విద్యశాఖ అధికారి ఉమాశంకర్ తెలిపారు. సోమవారం మండల విద్యశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 18న స్థానిక సింగరేణి హైస్కూల్స్‌లో విద్యార్థులకు క్రీడా పోటీలు జరుగుతాయన్నారు.

పాల్వంచ మండలంలో..

పాల్వంచ రూరల్, జూన్ 16: క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశం కోసం ఈ నెల 19న మండలంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ (బాలుర) క్రీడా ప్రాంగణంలో విద్యార్థులకు ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంఈవో శ్రీరామ్మూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే మెచ్చా జన్మదిన వేడుకలు

అశ్వారావుపేటలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అశ్వారావుపేట/ చంద్రుగొండ/ దమ్మపేట, జూన్ 16 : మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను సోమవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేటలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, మాజీ వైఎస్ ఎంపీపీ చిట్లూరి ఫణీంద్ర, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సంకా ప్రసాద్, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు, పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ ముఖ్య కార్యకర్తలకు స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో నాయకులు తాడేపల్లి రవి, గొడవర్తి వెంకటేశ్వరరావు, సాదు జోత్స్న బాయి, మందపాటి రాజమోహన్‌రెడ్డి, నక్కా రాంబాబు, నార్లపాటి చిన్నబ్బాయి, మోహన్ పాల్గొన్నారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కొణకండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, భూపతి రమేష్, నల్లమోతు వెంకటనారాయణ, సూర వెంకటేశ్వరరావు, సత్తి నాగేశ్వరరావు, మద్దిరాల చిన్నపిచ్చయ్య, శ్రీనివాసరావు, అంజన్‌రావు, గపార్‌మియా, యాకూబ్, లక్ష్మీ నారాయణ, వాసు, శ్రీను పాల్గొన్నారు. దమ్మపేట బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దొడ్డా రమేష్, గాజుబోయిన యేసుబాబు, అంకత ఉమామహేశ్వరరావు, జగలం వాసు, రావూరి శ్రీనివాసరావు, లక్ష్మణరావు, రామయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సత్య, చిన్న వెంకటేశ్వరరావు, రాజు, అబ్దుల్‌జిన్న, బుడే, ప్రసాద్, వెంకటేశ్వరరావు, గోపి, శ్రీను, మధు, నాగయ్య, మల్లేశ్వరరావు, పుల్లారావు, నరేందర్, నాని, నాగరాజు, శేషాద్రి పాల్గొన్నారు.

గిరిజన మహిళా సొసైటీలకే

ఇసుక ర్యాంపుల బాధ్యత : ఐటీడీఏ పీవో రాహుల్



మాట్లాడుతున్న పీవో రాహుల్

భద్రాచలం, జూన్ 16 : ఐటీడీఏ, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ గిరిజన మహిళలకు పారిశ్రామికంగా చేయూతనందిస్తున్నదని, ఇసుక ర్యాంపుల నిర్వహణ బాధ్యత వారికే అప్పగిస్తున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో మహిళా సొసైటీలతో నిర్వహించిన సమావేశంలో పీవో మాట్లాడారు. ఐటీడీఏ పరిధిలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న గిరిజన మహిళలు కాంట్రాక్టర్లు, బినామీలను నమ్మి ఇసుక ర్యాంపుల నిర్వహణ వారికి అప్పగించవద్దన్నారు. మహిళలు ఐక్యంగా ఉండి సొంతంగా ఇసుక ర్యాంపులు నిర్వహించుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని సూచించారు. ఇసుక స్టాక్ పాయింట్‌కి చేరవేసిన దగ్గరి నుంచి వాటి నిర్వహణ బాధ్యత పూర్తిగా ఇసుక సొసైటీ మహిళలే నిర్వహించాలన్నారు. అక్కడి ఇబ్బందులను గిరిజన మహిళలను అడిగి తెలుసుకుని పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో పీసా స్పెషలాఫీసర్ మణిధర్, ఖనిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్‌నాయక్, సొసైటీల మహిళలు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించిన టీచర్

పర్ణశాల, జూన్ 16 : మండలంలోని పర్ణశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఉబ్బా శివయ్య తన ఇద్దరు కుమారులను అంజిబాక ఎంపీపీఎస్‌లో చేర్పించారు. పెద్ద కుమారుడు ఉబ్బ హర్షవర్ధన్‌ను 4వ తరగతిలో, చిన్న కుమారుడు ఖుషి వర్ధన్‌ను 2వ తరగతిలో చేర్పించారు. ప్రభుత్వ బడిలో చేర్పించిన టీచర్‌ను పలువురు అభినందించారు.హెచ్‌ఎం పార్వతి, పర్ణశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ఏజే ప్రభాకర్, ఉబ్బ శివ, పర్ణశాల సోషల్ టీచర్ పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

దమ్మపేట, జూన్ 16 : ఐసీడీఎస్ ప్రాజెక్టు దమ్మపేట మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి హేమసత్య ఆధ్వర్యంలో మండలంలోని మల్కారం సెక్టారులో పరిధి రాచురిపల్లిలో సోమవారం అమ్మమాట- అంగన్‌వాడీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, 3 సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించుట, నూతన భోజన జాబితాలో భాగంగా వారికి ఎగ్‌బిర్యానీతో భోజనం, యుక్త వయస్సు బాలికలను పల్లి, మిల్లెట్ చిక్కిలను అందించి రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీదేవి, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'పోలీసుల సహకారంతో సమస్యలు పరిష్కరించుకోవాలి'

పాల్వంచ రూరల్, జూన్ 16: మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గొత్తికోయలు తమ సమస్యలను పోలీసులకు తెలిపి పరిష్కరించుకోవాలని సీఐ సతీశ్‌కుమార్ సూచించారు. మండల శివారులో ఉన్న గొత్తికోయ గ్రామమైన రాళ్లచెలకను పోలీసు సిబ్బందితో కలిసి సోమవారం ఆయన సందర్శించారు. గ్రామంలో నూతన వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. ఇన్‌ఫార్మర్ నెపంతో గిరిజనులను హతమారుస్తున్న మావోయిస్టులకు సహరించవద్దని, వారి ప్రలోభాలకు లొంగవద్దని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి సహరించవద్దని సూచించారు. అనంతరం పలువురు గొత్తికోయలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎస్సై సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతు రాష్ట్ర బృందం పర్యటన

అశ్వారావుపేట, జూన్ 16 : ఆయిల్‌పాం సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు మంగళవారం రాష్ట్ర రైతు బృందం ఉమ్మడి ఖమ్మం జిల్లా మండలాల్లో పర్యటిస్తుందని ఆయిల్‌పాం గ్రోవర్స్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి కె.పుల్లయ్య తెలిపారు. ఖమ్మంజిల్లా వేంసూరు, సత్తుపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో పర్యటించి ఆఫ్ టైప్ మొక్కలతో నష్టపోయిన రైతులను పరామర్శిస్తారని వివరించారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

కేవోసీలో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలి

టేకులపల్లి, జూన్ 16 : మండలంలోని కోయగూడెం ఉపరితలగనిలో క్వాలిటీ బొగ్గు ఉత్పత్తి చేయడం ప్రతిఒక్కరి బాధ్యత అని కేవోసీ జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య అన్నారు. సోమవారం టేకులపల్లి మండలంలోని కేవోసీలో కార్మికులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణతోపాటు నాణ్యమైన ఉత్పత్తి కూడా అవసరమన్నారు. సమష్టి కృషితో బొగ్గు నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలని అధికారులకు సూచనలిచ్చారు. సమావేశంలో కేవోసీ పీవో గోవిందరావు, క్వాలిటీ మేనేజర్ రాందాస్, ఇన్‌చార్జి మేనేజర్ యూ బ్రహ్మం, అన్ని షిఫ్టుల అండర్ మేనేజర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

'సహకార సంవత్సరంగా గుర్తించడం హర్షణీయం'

చుంచుపల్లి, జూన్ 16: 2025 సంవత్సరాన్ని సహకార రంగ సంవత్సరంగా అంతర్జాతీయ వేదిక గుర్తించడం హర్షణీయమని కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహనుంతరావు అన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలోని సంఘం కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరాన్ని సహకార సంవత్సరంగా గుర్తించడం వల్ల సహకార వ్యవస్థ బలోపేతమవుతుందని అన్నారు. సొసైటీ ఉపాధ్యక్షుడు కూచిపూడి జగన్నాధరావు, సొసైటీ డైరెక్టర్లు బండి అమృతరావు, గుగులోత్ చందర్, రాంచందర్, రైతులు పాల్గొన్నారు.

'బీఆర్ఏవోయూలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం'

పాల్వంచ రూరల్, జూన్ 16: బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీఆర్ఏవోయూ)లో మూడేళ్ల బీఏ, బీకామ్, బీఎస్సీ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ఈ నెల 13 నుంచి దరఖాస్తు చేసుకునే ప్రక్రియ ప్రారంభమైందని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 7382929727 నంబరును సంప్రదించాలని సూచించారు.

ఆటపాటలతో విద్య.. పౌష్టికాహారం

టేకులపల్లి, జూన్ 16 : అటపాటలతో కూడిన విద్య, పౌష్టికాహారం అంగన్‌వాడీ కేంద్రంలో ఉంటుందని సీడీపీవో కేఎం తార అన్నారు. సోమవారం అమ్మమాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా టేకులపల్లిలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసాలు నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ అనురాధ, టీచర్లు ఇందిరమ్మ, నాగమణి, పాల్గొన్నారు.

డిప్యూటీ జీఎం (పర్సనల్)గా 'గామాలపాటి'

రామవరం జూన్ 16: సింగరేణి ఇల్లెందు ఏరియా డిప్యూటీ జీఎం (పర్సనల్)గా పనిచేస్తున్న గామాలపాటి వెంకటమోహన్‌రావు కొత్తగూడెం ఏరియా డిప్యూటీ జీఎం (పర్సనల్) బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం కొత్తగూడెంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఏరియాలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు, సిబ్బంది తదితరులు వెంకటమోహన్‌రావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. సింగరేణి అధికారులు గోవర్ధన్ హరీశ్, మజ్జి మురళి, మోహ్మద్ మాథీన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి డైరెక్టర్ (పా)కు సన్మానం

కొత్తగూడెం సింగరేణి, జూన్ 16: సింగరేణి డైరెక్టర్ (పా)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ పోట్రును సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు నాగేశ్వరరావు, రమేష్, ప్రకాష్, నరేంద్రబాబు, హరీష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

రోస్టర్ విధానం అమలు బాగుంది: రామచందర్

రామవరం జూన్ 16: కొత్తగూడెం ఏరియా ఎస్సీ ఉద్యోగుల ఉద్యోగోన్నతుల్లో రోస్టర్ విధానం అమలు తీరు బాగుందని చీఫ్ లైజన్ ఆఫీసర్, మణుగూరు ఏరియా జీఎం డీ.రామచందర్, రోస్టర్ పాయింట్ వెరిఫికేషన్ సభ్యులు అన్నారు. రోస్టర్ రిజిస్ట్రేషన్ వెరిఫికేషన్ కోసం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయానికి సోమవారం వారు వచ్చారు. పాయింట్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. రోస్టర్ రూల్స్ ప్రకారం ఉద్యోగోన్నతులు జరుగుతున్నాయోలేదో అనే అంశంపై సంబంధిత అధికారులతో సమీక్షించి సంతృప్తి వ్యక్తంచేశారు.

'సంక్షేమ బోర్డు ప్రైవేటీకరణను ఆపాలి'

కొత్తగూడెం అర్బన్ జూన్ 16: తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ప్రైవేటీకరణ ఆపాలని ఏఐటీయూసీ బీడబ్ల్యూసీ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ కోరారు. ఈ మేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్‌ను, జిల్లా లేబర్ కమిషనర్‌ను సోమవారం వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. కృష్ణ, గోపి నాయక్, పున్నయ్య, శంకరాచారి పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

ఆళ్ళపల్లి, జూన్ 16 : గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆళ్ళపల్లి ఎస్సై సోమేశ్వర్ అన్నారు. సోమవారం మండల పరిధి వెంకటాపురం పంచాయతీ పాలగుంపు గొత్తికోయగుంపులో సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ సంఘవిద్రోహ శక్తులకు సహకరించవద్దని సూచించారు.

టీబీ మహమ్మారితో జాగ్రత్తగా ఉండాలి

- డాక్టర్ ప్రియాంక

ఇల్లెందు రూరల్, జూన్ 16 : టీబీ మహమ్మారితో జాగ్రత్తగా ఉండాలని కొమరారం పీహెచ్‌సీ డాక్టర్ ప్రియాంక అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీలో క్షయ వ్యాధి శిబిరాన్ని నిర్వహించి పరీక్షలు చేశారు. టీబీ నిర్ధారణ అయిన వారికి పోర్టబుల్ ద్వారా స్క్రీనింగ్, ఎక్స్‌రేలు తీశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సమ్మయ్య, శంకర్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

పినపాక, జూన్ 16 : సర్వే చేసిన పోడు భూములకు వెంటనే పట్టాలివ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నిమ్మల వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పోడు సాగుదారులతో ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముట్టడి, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ప్రకటించిన ప్రకారం పోడు సాగుదారులందరికీ పట్టాలివ్వాలని కోరారు. అటవీశాఖ అధికారుల దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దుబ్బా గోవర్దన్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు మడవి రమేష్, పోడు సాగుదారులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం

పాల్వంచ రూరల్, జూన్ 16: ప్రియుడి బ్లాక్ మెయిలింగ్‌ని తట్టుకోలేక ఓ యువతి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని లక్ష్మీదేవిపల్లి (యూ)లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పాల్వంచ పట్టణ పరిధిలోని రామస్వామి గుంపునకు చెందిన యువతికి ఇల్లెందు రాచబోయిన గూడేనికి చెందిన ధరావత్ రాకేశ్ అనే యువకుడితో కొద్దినెలల క్రితం ఇన్‌స్టాగ్రాంలో పరిచయం ఏర్పడింది. తరువాత అది ప్రేమగా మారింది. అయితే, తనకు కొంత డబ్బు కావాలంటూ సదరు యువతిని రాకేశ్ ఇటీవల అడిగాడు. డబ్బులు ఇవ్వడానికి ఆమె నిరాకరించింది. దీంతో ఆగ్రహించిన రాకేశ్.. ఆమె ఫొటోలు, వీడియోలను బయట పెడతానంటూ ఆ యువతిని బెదిరించసాగాడు. ఈ విషయం ఆ యువతి తండ్రికి తెలియడంతో ఆమెను లక్ష్మీదేవిపల్లి (ఉల్వనూరు)లోని ఆమె అమ్మమ్మ ఇంటికి పంపాడు. అయినప్పటికీ రాకేశ్.. ఆ యువతిని బ్లాక్‌మెయిల్ చేస్తూ అదేపనిగా మెసేజీలు పంపుతున్నాడు. దీంతో విసిగిపోయిన ఆ యువతి ఈ నెల 15న పురుగులమందు తాగింది. ఈ విషయాన్ని గుర్తించిన ఆమె తండ్రి.. చికిత్స కోసం ఆమెను పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాడు. పాల్వంచ రూరల్ పోలీసులు రాకేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ మృతి

బూర్గంపహాడ్, జూన్ 16 : ఆగిఉన్న టిప్పర్‌ను వెనక నుంచి మరో టిప్పర్ ఢీకొట్టడంతో టిప్పర్ డ్రైవర్ మృతిచెందాడు. ఈ సంఘటన మండల పరిధిలోని సందెళ్ల రామాపురం సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సందెళ్ల రామాపురం సమీపంలో అశ్వాపురం మండలం ఆమెర్ద గ్రామానికి చెందిన టిప్పర్ డ్రైవర్ సందీప్(25) తన వాహనాన్ని రహదారి పక్కన నిలిపి ఉంచి దాని ముందు నిలబడ్డాడు. ఈ క్రమంలో వెనుక నుంచి వస్తున్న మరో టిప్పర్ ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొట్టగా అదుపుతప్పి సందీప్ మీద నుంచి దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో సందీప్ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై రాజేష్ ఘటనా ప్రదేశానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న రవికాంత్, జాఫర్ హుస్సేన్

ఇల్లెందు, జూన్ 16 : రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును ఇల్లెందు ఏరియా టీబీజీకేఎస్ నాయకుడు జాఫర్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకుడు కొంటూ రవికాంత్ సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినట్లు వారు తెలిపారు.

భీమవరం పాఠశాలకు వితరణ

దుమ్ముగూడెం, జూన్ 16 : మండల పరిధిలోని భీమవరం ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు ఆర్ఎంపీ బైరెడ్డి సాయిబాబు తన కుమారుడు రాహుల్ జ్ఞాపకార్థం సోమవారం స్కూల్ బ్యాగులు, భోజనం వితరణ చేశారు. అదేవిధంగా భీమవరం గ్రామానికి చెందిన అపకా వెంకటేశ్వర్లు, తిరుపతమ్మ దంపతుల కుమారుడు ఈశ్వర్ జ్ఞాపకార్థం వాటర్‌బాటిళ్లు వితరణ చేశారు. కార్యక్రమంలో మచ్చా రమేష్, మచ్చా నర్సమ్మ, సోయం వెంకటేశ్వర్లు, మడకం సింగరాజు, అపకా సత్యం, కణితి రాజేష్, వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్ దేవమ్మ, పాఠశాల హెచ్‌ఎం అపకా బాలరాజు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

టేకులపల్లి, జూన్ 16 : మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ ఈ నెల 17వ తేదీ మంగళవారం హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం టేకులపల్లి మండల కేంద్రంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు శంకర్, చందా, మంచా,రమేశ్, నగేశ్ పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

బూర్గంపహాడ్, జూన్ 16 : అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మండల పరిధిలోని భద్రాచలం-మణుగూరు క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం... క్రాస్‌రోడ్డు వద్ద ఎస్సై నాగభిక్షం తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ద్విచక్రవాహనంపై ఇద్దరు వ్యక్తులు వస్తూ అనుమానాస్పందంగా కనిపించడంతో వాహనాన్ని తనిఖీ చేయగా 330 గ్రాముల గంజాయి లభ్యమైంది. వారిని విచారించగా హైదరాబాద్ వనస్థలిపురానికి చెందిన దాసరి మధుకిరణ్, బండ్లగూడకు చెందిన అల్లూరి కరుణాకర్‌రెడ్డి అని, ఒడిస్సాలో గంజాయిని కొనుగోలు చేసినట్లు తెలిపారని పేర్కొన్నారు. గంజాయి విలువ రూ.16,500 ఉంటుందని తెలిపారు. అక్రమ రవాణాకు సహకరించిన సలీమ్, ఉదయ్‌తోపాటు వృద్ధుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

ముగ్గురు నిందితుల అరెస్ట్

అశ్వారావుపేట, జూన్ 16 : గంజాయి కేసులో పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులను అశ్వారావుపేట పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెలలో గంజాయి తరలిస్తున్న కొందరు యువకులు పట్టుబడ్డారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న పలువురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిలో అశ్వారావుపేటకు చెందిన ములగచర్ల వంశీ, పాండ్ల గౌరీ ప్రసాద్, కోడెల్లి మదన్‌ను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ వివరించారు. సమావేశంలో ఎస్సై యయాతి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

టేకులపల్లి, జూన్ 16 : విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతిచెందిన ఘటన టేకులపల్లి మండలంలోని దాసుతండా పంచాయతీ రేగులతండాలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. టేకులపల్లి ఎస్ఐ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. రేగులతండా గ్రామానికి చెందిన తేజావత్ కిషన్(55) స్నానానికి వెళ్లి దుస్తులను ఇనుప దండెంపై ఆరేశాడు. దండెనికి విద్యుత్ సరఫరా కావడంతో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే చనిపోయారు. మృతుడి కుమారుడు తేజావత్ మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కిషన్ మృతదేహాన్ని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించి నివాళి అర్పించారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

రామవరం, జూన్ 16: వేగంగా వెళ్తున్న రైలు నుంచి జారి పడిన ప్రమాదంలో భద్రాద్రి జిల్లాకు చెందిన వ్యక్తి జనగాం జిల్లా రఘునాథపల్లిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. చుంచుపల్లి మండలం రుద్రంపూర్‌కు చెందిన పుల్లారి సుభాష్ (49) ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లి ఆదివారం రాత్రి తిరిగి రైలులో కొత్తగూడెం వస్తున్నాడు. రైలు జనగాం జిల్లా రఘునాథపల్లి వద్దకు చేరుకున్న సమయంలో ప్రమాదవశాత్తూ అతడు జారి పడడంతో మృతిచెందాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై దాడి : ఇద్దరిపై కేసు నమోదు

ఇల్లెందు, జూన్ 16 : కక్షతో ఇద్దరు వ్యక్తులు ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటన ఇల్లెందు పట్టణం జగదాంబ సెంటర్‌లో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లెందు పట్టణం 13వ నెంబర్ బస్తీకి చెందిన శనిగారపు శ్యామ్‌మూర్తిని జగదాంబ సెంటర్ హోటల్‌కు చెందిన నాగరాజు, శ్రావణ్ కక్షపూరితంగా రోకలిబండతో దాడి చేశారు. శ్యామ్‌మూర్తి తీవ్రగాయలతో ఖమ్మంలో చికిత్స పొందుతున్నాడు. శ్యామ్‌మూర్తి బంధువు అయిన ఆలూరి శ్రీనివాసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

వోల్వో బోల్తా : ఇద్దరికి గాయాలు

మణుగూరు టౌన్, జూన్ 16 : సింగరేణి ఓసీ-4 దుర్గా ఓబీ కంపెనీకి చెందిన ఓల్వో ఆదివారం అర్ధరాత్రి బోల్తా పడింది. ఓబీ పనులు చేస్తున్న ఓల్వో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరు హెల్పర్లు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే సహోద్యోగులు అప్రమత్తమై గాయపడిన వారిని కొత్తగూడెం సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★కొమరవెల్లి కొండపోచమ్మ గుడి దగ్గరలో 150 Sq.yds. ప్లాట్ 6 లక్షలు మాత్రమే. 60 రోజులలో ఫుల్ అమౌంట్ పే చేసిన వారికి 5 గ్రామ్స్ గోల్డ్ & రిజిస్ట్రేషన్ ఫ్రీగా చేయబడును. ఫ్రీ సైట్ కాల్ మీ. 8919302962 / 7702925337.

NT-347052

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.